# అటల్ పింఛను యోజన (ఏపీవై)- పథకం వివరాలు

## 1. పరిచయం

1.1 పేద కార్మికుల ఉద్యోగ విరమణ అనంతరం వారి వృద్ధాప్యంలో ఆదాయ భద్రత కోసం జాతీయ పింఛను వ్యవస్థ (ఎన్‌పిఎస్)లో డబ్బు దాచుకునేలా భారత ప్రభుత్వం ఆలోచనల నుంచి ఈ పథకం పుట్టింది. అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు ఎదుర్కొనే సుదీర్ఘ సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ విరమణ అనంతరం ఆనందంగా జీవించేందుకు స్వచ్ఛందంగా పొదుపు చేసేలా ప్రోత్సహించడం దీని ముఖ్యోద్దేశం. 2011-12 లో నిర్వహించిన 66వ ఎన్‌ఎస్‌ఎస్‌ఓ సర్వే ప్రకారం 88% కార్మికులు అంటే సుమారు 47.29కోట్ల మంది ఎలాంటి పింఛను సదుపాయం లేకుండా ఉన్నారు. అలాంటి వారికోసం 2010-11లో స్వావలంబన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ మేరకు స్వావలంబన్ పథకంలో 60ఏళ్ల వయస్సు వచ్చేసరికి ఖచ్చితంగా పింఛను సదుపాయం కల్పించబడుతుంది.

1.2 భారతీయులందరి కోసం బీమా మరియు పింఛను రంగాల్లో ఉత్తమమైన సామాజిక రక్షణ పథకాలను ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేకించి పేదలకు దానిని హక్కుగా అందించేందుకు 2015-16 ఏడాది బడ్జెట్లో ప్రవేశపెట్టింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం అటల్ పింఛను యోజనను (ఏపీవై) ప్రకటించింది. దీని ద్వారా నిర్ణీత సమయానికి చెల్లించిన మొత్తానికి తగినట్లు కచ్చితమైన పింఛన్ అందజేయబడుతుంది. అసంఘటిత రంగాల్లో పనిచేసే పౌరులందరి కోసం ఏపీవై రూపొందించబడింది. ఇది జాతీయ పింఛను వ్యవస్థను అనుసరించి భవిష్యనిధి నియంత్రణ మరియు అభివృద్ధి సంస్థ (పీఎఫ్ఆర్డీఏ) ద్వారా రూపొందించిన పథకం. ఏపీవై కింద ఖాతాదారులు నిర్దిష్టమైన కనీస పింఛను నెలకు రూ.1000, రూ.2000, రూ.3000, రూ.4000, రూ.5000 చొప్పున 60 ఏళ్ల వరకు వారు చెల్లించిన మొత్తం మీద ఆధారపడి చెల్లించబడుతుంది. ఇది ఏపీవైలో చేరే వయస్సుపై ఆధారపడి ఉంటుంది. ఏపీవైలో చేరేందుకు కనీస వయస్సు 18 సంవత్సరాలు మరియు గరిష్ట వయస్సు 40 సంవత్సరాలు. అందుకు అనుగుణంగానే ఏపీవైలో ఖాతాదారుడు చెల్లింపులు జరిపేందుకు కనీస కాలవ్యవధి 20 ఏళ్లు అంతకంటే ఎక్కువ. నిర్దేశిత కనీస పింఛను మొత్తానికి ప్రభుత్వం హామీ ఇస్తుంది. ఏపీవై జూన్ 1 నుంచి అమల్లోకి వస్తుంది.

## 2. ఏపీవై వలన ప్రయోజనం

2.1 నిర్దేశిత పింఛను మొత్తం రూ.1000 నుంచి 5000 మధ్య ఉంటుంది. ఖాతాదారుడు 18 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సుకలిగినట్లైతే చెల్లించాల్సిన మొత్తాల్లో స్వల్ప మార్పులుంటాయి. ఖాతాదారుడు చిన్న వయస్సులో చేరినట్లైతే చెల్లించాల్సిన మొత్తం తక్కువగానూ, వయస్సు పెరిగే కొద్దీ ఎక్కువగానూ ఉంటుంది.

## 3. ఏపీవైలోచేరేందుకు అర్హత

3.1 అటల్ పింఛను యోజన (ఏపీవై)లో అన్ని బ్యాంకుల ఖాతాదారులు చేరవచ్చు. ఐదేళ్ల కాలవ్యవధికి చెల్లించే మొత్తంలో 50% లేదా ఏడాదికి రూ.1000 ఏది తక్కువైతే అది కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. 2015-16 నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరాల్లో అంటే ఖాతాదారులు ఎవరైతే 1జూన్, 2015 నుంచి 31డిసెంబర్, 2015 మధ్య కాలంలో చేరతారో, ఎవరైతే చట్టబద్ధమైన సామాజిక రక్షణ పథకాలు వర్తించని మరియు ఆదాయ పన్ను పరిధిలోకి రానివారికి ప్రభుత్వ చెల్లింపు అందుబాటులో ఉంటుంది. ఈ తేదీల తర్వాత కూడా పథకం అమల్లో ఉంటుంది కానీ చెల్లింపుల్లో మాత్రం ప్రభుత్వం చెల్లింపు వహించదు.

3.2 విడతలవారీ చెల్లింపునకు పీఎఫ్ఆర్డీఏ నిర్ణయించిందనే సమాచారాన్ని సెంట్రల్ రికార్డ్ కీపింగ్ ఏజెన్సీ ధ్రువీకరించగానే పీఎఫ్ఆర్డీఏ కేటాయించిన అర్హమైన ప్రాన్ ఖాతాలకు ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది.

## 4. చేరేందుకు వయస్సు మరియు చెల్లింపుల కాలవ్యవధి

4.1 ఏపీవైలో చేరేందుకు కనీస వయస్సు 18 సంవత్సరాలు మరియు గరిష్టంగా 40 సంవత్సరాలు. 60 ఏళ్ల వయస్సు రాగానే పథకం నుంచి తప్పుకోవడంతో పాటు పింఛను మొదలవుతుంది. అందువల్ల ఏపీవై కింద చెల్లింపులు జరపడానికి కనీస వ్యవధి 20 సంవత్సరాలు అంత కంటే ఎక్కువ.

## 5. ఏపీవై లక్ష్యం

5.1 ప్రధానంగా అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులే లక్ష్యం

## 6. నమోదు మరియు ఖాతాదారుడి చెల్లింపులు

6.1 అన్ని బ్యాంకుల ఖాతాదారులు ఏపీవైలో చేరేందుకు ఎవరైతే అర్హుల్లో, వారి ఖాతాల నుంచి ఆటో డెబిట్ సదుపాయం కలిగి ఉన్నట్లయితే కలెక్షన్ ఛార్జీలు తగ్గింపునకు దోహదం చేస్తుంది. అలాంటి ఖాతాదారులు తమ పొదుపు ఖాతాలో అవసరమైన నగదును గడువు తేదీల్లో నిల్వ ఉండేలా చూసుకుంటే అపరాధ రుసుమును నిరోధించవచ్చు. ఏపీవైలో జమచేసిన ప్రారంభ తేదీని అనుసరించి నెలవారీ చెల్లింపు గడువులు ఉంటుంది. నిర్దేశించిన సమయంలో తరచూ చెల్లింపుల్లో విఫలమవుతూ ఉంటే ఖాతా మూసివేయబడుతుంది మరియు ప్రభుత్వం నుంచి అందే మొత్తం ఏదైనా నిలిపివేయబడుతుంది. ఈ పథకంలో లబ్ధి పొందేందుకు ఏ కారణం చేతనైన సరే అతడు/ఆమె యొక్క వివరాల్లో ఏదైనా అసత్య సమాచారం అందించినచో ప్రభుత్వం నుంచి పొందిన మొత్తం చెల్లింపు, అపరాధ రుసుముతో కోల్పోతారు. నమోదు చేయించుకోవాలంటే లబ్ధిదారుడు, జీవిత భాగస్వామి మరియు నామినీల గుర్తింపునకు, భవిష్యత్ లో తలెత్తే పింఛను సంబంధిత హక్కులు మరియు అర్హత సంబంధిత విభేదాలు రాకుండా చేసేందుకు ఆధార్ ఒక ముఖ్యమైన పత్రం. ఖాతాదారుల అవసరం మేరకు నెలవారీ పింఛను మొత్తం రూ.1000 నుంచి రూ.5000 వరకూ మరియు క్రమం తప్పకుండా నిర్దేశించిన నెలసరి మొత్తాన్ని చెల్లించాలి. అందుబాటులోని నెలవారీ పింఛను మొత్తాల మేరకు ఖాతాదారులు పింఛను మొత్తాన్ని తగ్గించుకునేందుకు లేదా పెంచుకునేందుకు వీలుంది. ఈ మేరకు ఏడాదిలో ఒకసారి ఏప్రిల్ నెలలో ఈ సదుపాయం కల్పించబడినది. ప్రతి ఖాతాదారుడు ఏపీవైలో చేరిన తర్వాత సూచించిన పింఛను మొత్తం, భాగస్వామ్యం, చెల్లించాల్సిన గడువు తేదీ, ప్రాన్, ఇతరములు ముద్రించిన రసీదు పత్రం అందజేయబడుతుంది.

## 7. నమోదు చేసే సంస్థలు

7.1 జాతీయ పింఛను వ్యవస్థ కింద పనిచేసే అందుబాటులోని అన్ని కేంద్రాలు (అధీకృత సేవా కేంద్రాలు) మరియు స్వావలంబన్ పథకంలో నమోదు చేసుకున్న లబ్ధిదారులకు బ్యాంకులు, సంస్థలు, నాన్ బ్యాంకింగ్ సంస్థలు, సూక్ష్మ రుణ సంస్థల ఏజెంట్లు, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్లు కార్యనిర్వహణకు సిద్ధంగా ఉంటారు. పీఎఫ్ఆర్డీఏ/ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రోత్సాహకాలను వారికి అందజేయడం జరుగుతుంది. అదే సరేనదిగా నిర్ణయించబడుతుంది.

## 8. ఏపీవై నిర్వహణ విధానం

8.1 ఇది భారత ప్రభుత్వం యొక్క పథకం. భవిష్య నిధి నియంత్రణ మరియు అభివృద్ధి మండలి ద్వారా నిర్వహించబడుతుంది. జాతీయ పింఛను వ్యవస్థకు చెందిన సంస్థాగత నిర్మాణం ద్వారా ఏపీవైలో నమోదు చేయబడతారు. ఏపీవైలో నమోదు పత్రంతో పాటు ఖాతా ప్రారంభించడం సహా అన్నీ పీఎఫ్ఆర్డీఏ సూచనల మేరకే జరుగుతాయి.

## 9. ఏపీవైకి నిధులు సమకూర్చడం

9.1 ప్రభుత్వం సమకూర్చేవి (i) ఖాతాదారులకు నిర్దేశిత పింఛను హామీ అందజేయబడుతుంది (ii) అర్హులైన ఖాతాదారులు చెల్లించే మొత్తంలో 50% లేదా ఏడాదికి రూ.1000 ఏది తక్కువైతే అది చెల్లిస్తుంది మరియు (iii) అంతేకాకుండా ప్రజలు ఏపీవైల చేరేందుకు కృషిచేసిన సంస్థలకు ప్రోత్సాహకాలను అందజేస్తుంది.

## 10. స్వావలంబన్ లబ్ధిదారులు ఏపీవైలోకి మార్చబడటం

10.1 స్వావలంబన్ ఖాతాదారుడు అర్హుడైనట్లయితే ఏపీవై పథకంలోకి వారి అంగీకారంతో మార్చబడుతుంది. అంటే స్వావలంబన్ ఖాతాదారుడు ఎవరైతే ఉన్నారో వారికి ఐదేళ్లపాటు ఏపీవై పథకం కింద ప్రభుత్వ చెల్లింపు లభిస్తుంది. అంటే ఇప్పటికే ఒక ఏడాది ప్రభుత్వం భాగస్వామ్యం పొందిఉంటే మిగిలిన 4 సంవత్సరాలకు ఈ పథకం వర్తిస్తుంది. స్వావలంబన్ లబ్ధిదారులకు ఏపీవై పథకంలో ప్రభుత్వ చెల్లింపు 2016-17 వరకు అందించబడుతుంది. అర్హులైన వారికి జాతీయ పింఛను పథకం ప్రకారం స్వావలంబన్ పథకం నిబంధనల ప్రకారం వయోపరిమితి మేరకు కొనసాగించబడుతుంది.

10.2 స్వావలంబన్ పథకంలోని 18-40 ఏళ్ల మధ్యనున్న ఖాతాదారులు అభ్యంతరం వ్యక్తంచేయకుంటే ఏపీవైలోకి మార్చబడతారు. కొత్త పథకంలోనికి ఇబ్బందులు లేకుండా మార్చేందుకు అలాంటి ఖాతాదారులకు సంబంధిత వ్యక్తుల నుంచి సహాయ సహకారాలు అందించబడతాయి. అలాంటి ఖాతాదారులు దగ్గరలోని అధీకృత బ్యాంకు శాఖను సంప్రదించి వారి యొక్క స్వావలంబన్ ఖాతాను ప్రాన్ వివరాలతో ఏపీవైకి మార్చుకోవచ్చు.

10.3 40 ఏళ్లు పైబడిన స్వావలంబన్ ఖాతాదారులు ఈ పథకంలో కొనసాగేందుకు ఆసక్తి చూపించకపోతే మొత్తం పెట్టుబడిని వెనక్కి తీసుకోవచ్చు. 40 ఏళ్లు పైబడిన ఖాతాదారులు ఈ పథకంలో కొనసాగేందుకు ఆసక్తి కలిగి ఉన్నట్లయితే వారికి 60 సంవత్సరాలు వచ్చే వరకూ కొనసాగి అన్ని సదుపాయాలు పొందవచ్చు.

## 11. సక్రమంగా చెల్లించనందుకు అపరాధ రుసుము

11.1 ఏపివై కింద నమోదు చేసుకున్న వ్యక్తిగత ఖాతాదారులు నెలవారీ చెల్లింపులు చేసేందుకు అవకాశం కలిగి ఉంటారు. ఆలస్యంగా జరిపే చెల్లింపులకు బ్యాంకులు అదనపు సొమ్ము వసూలుచేయాల్సి ఉంటుంది, ఆ మొత్తం నెలకు రూ.1 నుంచి రూ.10 వరకు కింద చూపిన విధంగా ఉంటుంది:

- చెల్లింపు నెలకు రూ.100 వరకు నెలకు రూ.1.
- చెల్లింపు నెలకు రూ. 101 నుంచి 500 వరకు నెలకు రూ. 2.
- చెల్లింపు నెలకు రూ. 501 నుంచి 1000 వరకు నెలకు రూ.5.
- చెల్లింపు నెలకు రూ. 1001కి పైబడి నెలకు రూ.10.

ఖాతాదారుడి పింఛనులో వడ్డీ/ అపరాధ రుసుము నిర్ణీత మొత్తంలో భాగంగా ఉంటాయి.

11.2 చెల్లింపులు నిలిపివేసినట్లయితే పరిణామాలు ఈ క్రింది విధంగా ఉంటాయి:

- 6 నెలల తర్వాత ఖాతా స్తంభింపడుతుంది.
- 12 నెలల తర్వాత ఖాతా రద్దుచేయబడుతుంది.
- 24 నెలల తర్వాత ఖాతా మూసివేయబడుతుంది.

## 12. ఆలస్యంగా జరిపే చెల్లింపులకు అదనపు సొమ్ము స్వీకరణ

12.1 ఏపీవై విధానంలో గడువు తేదీ లోపు ఖాతాదారుడి ఖాతా నుంచి చెల్లింపు జరుగుతుంది.

12.2 ప్రతి ఖాతాదారుడి యొక్క నెలవారీ చెల్లింపునకు గడువు తేదీ నెలలో మొదటి రోజు లేదా నెలలో మరే ఇతర రోజైనా కావచ్చు. ఖాతాలో నిధుల లభ్యత ఆధారంగా నెలలో ఎప్పుడైనా ఇది జరుగుతుంది.

12.3 నెలవారీ చెల్లింపులు FIFO (బకాయిల ప్రధాన్యత) ఆధారంగా తీసుకోబడతాయి. ముందస్తు గడవులోపు చెల్లించాల్సిన మొత్తం ఛార్జీలతో ముందు తీసుకోబడుతుంది.

12.4 నెల కంటే ఎక్కువ చెల్లింపులు బకాయి ఉన్నట్లయితే నిధుల లభ్యత ఆధారంగా తీసుకోబడతాయి లేనట్లయితే నెలవారీ చెల్లింపు నిర్దేశిత మొత్తం ద్వారా తీసుకోబడుతుంది. అన్ని వ్యవహారాల్లోనూ చెల్లింపులు నిర్దేశిత ఛార్జీలతో స్వీకరించబడతాయి. ఇదంతా బ్యాంకుల అంతర్గత వ్యవహారంలో భాగంగా జరుగుతుంది. ఖాతాల నిధులు లభ్యత ఆధారంగా బకాయి సొమ్ము తిరిగి తీసుకోవడం జరుగుతుంది.

## 13. ఏపీవై కింద భాగస్వామ్యపు పెట్టుబడులు

13.1 ఏపీవై కింద సేకరించిన సొమ్మును ప్రభుత్వం సూచించిన పెట్టుబడుల విధానం మేరకు పీఎఫ్ఆర్డీఏ నియమించిన పింఛనుల మొత్తం నిర్వహిస్తుంది. ఖాతాదారుడు పెట్టుబడుల విధానంలో కానీ పింఛను నిధుల్లోకానీ జోక్యం చేసుకునేందుకు ఎలాంటి అవకాశం ఉండదు.

## 14. ఖాతాదారులకు నిరంతరం సమాచారం

14.1 ఖాతాలో నగదు నిల్వకు సంబంధించిన సమాచారం, చెల్లింపుల వివరాలు అన్నీ దశలవారీగా ఏపీవై ఖాతాదారులకు సంక్షిప్త సందేశాల ( sms ) రూపంలో తెలియజేయబడతాయి. ఖాతాదారులు ఆర్థికఅంశాలు కాని నామినీ పేరు మార్పు, చిరునామా, ఫోన్ నెంబరు ఇతర వివరాలు అవసరమైతే మార్చుకునే అవకాశముంటుంది.
14.2 ఏపీవై ఖాతాదారులకు ఖాతా ప్రారంభ సమయంలో అందజేసిన మొబైల్ నెంబరుకు చెల్లింపుల సమాచారం, వారి ఖాతాలో నగదునిల్వ వివరాలు దశల వారీగా సంక్షిప్త సందేశం (ఎస్ఎమ్ఎస్) ద్వారా తెలియజేయబడుతుంది.

## 15. నిష్క్రమణ మరియు పింఛను చెల్లింపు

15.1 60 ఏళ్లు పూర్తయిన తర్వాత ఖాతాదారులు తమకు రావలసిన నెలవారీ పింఛను పొందేందుకు బ్యాంకులో అభ్యర్థన పత్రాన్ని ఇవ్వాలి.

15.2 కొన్ని ప్రత్యేక సందర్భాలు అంటే లబ్ధిదారుడు మరణిస్తే లేదా నయంకాని వ్యాధితో బాధపడుతున్నట్లైతే 60 ఏళ్ల కంటే ముందే పింఛను మొత్తాన్ని తీసుకునేందుకు అనుమతిస్తారు, లేకుంటే ముందస్తు చెల్లింపు అనుమతించబడదు.

## 16. చేరేందుకు వయస్సు, భాగస్వామ్యపు స్థాయిలు, నిర్దేశిత నెలవారీ పింఛను మరియు ఖాతాదారుని నామినీకి నగదు చెల్లింపులు

16.1 భాగస్వామ్యపు చెల్లింపు స్థాయిల పట్టిక, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామికి నిర్దేశిత కనీస నెలవారీ పింఛను మరియు వారి నామినీకి నగదు చెల్లింపునకు చెల్లించాల్సిన మొత్తం కాలపరిమితి కింద ఇవ్వబడినది. ఉదాహరణకు 18ఏళ్ల వయస్సులో ఖాతాదారుడు చేరినట్లైతే రూ.1000 పింఛను పొందేందుకు నెలకు రూ.42 మరియు రూ.5000 పింఛను పొందేందుకు నెలకు రూ.210 చెల్లించాలి. ఇదే నిర్దేశిత పింఛను స్థాయి కోసం 40ఏళ్ల వ్యక్తి నెలకు రూ.291 మరియు రూ.1454 చెల్లించాల్సి ఉంటుంది.

అటల్ పింఛను యోజన కింద ఖాతాదారులు రూ.1000 నెలవారీ పింఛను కోసం చెల్లించాల్సిన మొత్తం, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి మరియు నామినీకి చెల్లించే నగదు మొత్తం, చెల్లింపు స్థాయి తెలిపే పట్టిక .

| ప్రవేశ వయస్సు | చెల్లింపు గడువు (సంవత్సరాల్లో) | నెలవారీ చెల్లింపుల పట్టిక (రూపాయల్లో) | ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి నెలవారీ పొందే పింఛను (రూపాయల్లో) | ఖాతాదారుడి నామినీ పొందే నగదు మొత్తం పట్టిక (రూపాయల్లో) |
|---|---|---|---|---|
| 18 | 42 | 42 | 1,000 | 1.7 లక్షలు |
| 20 | 40 | 50 | 1,000 | 1.7 లక్షలు |
| 25 | 35 | 76 | 1,000 | 1.7 లక్షలు |
| 30 | 30 | 116 | 1,000 | 1.7 లక్షలు |
| 35 | 25 | 181 | 1,000 | 1.7 లక్షలు |
| 40 | 20 | 291 | 1,000 | 1.7 లక్షలు |

అటల్ పింఛను యోజన కింద ఖాతాదారులు రూ.2000 నెలవారీ పింఛను కోసం చెల్లించాల్సిన మొత్తం, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి మరియు నామినీకి చెల్లించే నగదు మొత్తం, చెల్లింపు స్థాయి తెలిపే పట్టిక .

| ప్రవేశ వయస్సు | చెల్లింపు గడువు (సంవత్సరాల్లో) | నెలవారీ చెల్లింపుల పట్టిక (రూపాయల్లో) | ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి నెలవారీ పొందే పింఛను (రూపాయల్లో) | ఖాతాదారుడి నామినీ పొందే నగదు మొత్తం పట్టిక (రూపాయల్లో) |
|---|---|---|---|---|
| 18 | 42 | 84 | 2,000 | 3.4 లక్షలు |
| 20 | 40 | 100 | 2,000 | 3.4 లక్షలు |
| 25 | 35 | 151 | 2,000 | 3.4 లక్షలు |
| 30 | 30 | 231 | 2,000 | 3.4 లక్షలు |
| 35 | 25 | 362 | 2,000 | 3.4 లక్షలు |
| 40 | 20 | 582 | 2,000 | 3.4 లక్షలు |

అటల్ పింఛను యోజన కింద ఖాతాదారులు రూ.3000 నెలవారీ పింఛను కోసం చెల్లించాల్సిన మొత్తం, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి మరియు నామినీకి చెల్లించే నగదు మొత్తం, చెల్లింపు స్థాయి తెలిపే పట్టిక .

| ప్రవేశ వయస్సు | చెల్లింపు గడువు (సంవత్సరాల్లో) | నెలవారీ చెల్లింపుల పట్టిక (రూపాయల్లో) | ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి నెలవారీ పొందే పింఛను (రూపాయల్లో) | ఖాతాదారుడి నామినీ పొందే నగదు మొత్తం పట్టిక (రూపాయల్లో) |
|---|---|---|---|---|
| 18 | 42 | 126 | 3,000 | 5.1 లక్షలు |
| 20 | 40 | 150 | 3,000 | 5.1 లక్షలు |
| 25 | 35 | 226 | 3,000 | 5.1 లక్షలు |
| 30 | 30 | 347 | 3,000 | 5.1 లక్షలు |
| 35 | 25 | 543 | 3,000 | 5.1 లక్షలు |
| 40 | 20 | 873 | 3,000 | 5.1 లక్షలు |

అటల్ పింఛను యోజన కింద ఖాతాదారులు రూ.4000 నెలవారీ పింఛను కోసం చెల్లించాల్సిన మొత్తం, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి మరియు నామినీకి చెల్లించే నగదు మొత్తం, చెల్లింపు స్థాయి తెలిపే పట్టిక .

| ప్రవేశ వయస్సు | చెల్లింపు గడువు (సంవత్సరాల్లో) | నెలవారీ చెల్లింపుల పట్టిక (రూపాయల్లో) | ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి నెలవారీ పొందే పింఛను (రూపాయల్లో) | ఖాతాదారుడి నామినీ పొందే నగదు మొత్తం పట్టిక (రూపాయల్లో) |
|---|---|---|---|---|
| 18 | 42 | 168 | 4,000 | 6.8 లక్షలు |
| 20 | 40 | 198 | 4,000 | 6.8 లక్షలు |
| 25 | 35 | 301 | 4,000 | 6.8 లక్షలు |
| 30 | 30 | 462 | 4,000 | 6.8 లక్షలు |
| 35 | 25 | 722 | 4,000 | 6.8 లక్షలు |
| 40 | 20 | 1164 | 4,000 | 6.8 లక్షలు |

అటల్ పింఛను యోజన కింద ఖాతాదారులు రూ.5000 నెలవారీ పింఛను కోసం చెల్లించాల్సిన మొత్తం, ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి మరియు నామినీకి చెల్లించే నగదు మొత్తం, చెల్లింపు స్థాయి తెలిపే పట్టిక .

| ప్రవేశ వయస్సు | చెల్లింపు గడువు (సంవత్సరాల్లో) | నెలవారీ చెల్లింపుల పట్టిక (రూపాయల్లో) | ఖాతాదారుడు మరియు అతని జీవిత భాగస్వామి నెలవారీ పొందే పింఛను (రూపాయల్లో) | ఖాతాదారుడి నామినీ పొందే నగదు మొత్తం పట్టిక (రూపాయల్లో) |
|---|---|---|---|---|
| 18 | 42 | 210 | 5,000 | 8.5 లక్షలు |
| 20 | 40 | 248 | 5,000 | 8.5 లక్షలు |
| 25 | 35 | 376 | 5,000 | 8.5 లక్షలు |
| 30 | 30 | 577 | 5,000 | 8.5 లక్షలు |
| 35 | 25 | 902 | 5,000 | 8.5 లక్షలు |
| 40 | 20 | 1,454 | 5,000 | 8.5 లక్షలు |